




ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
16-2-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 166

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## రేపు ఏపీలో బిల్ గేట్స్ పర్యటన



- సీఎం చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌తో కీలక అంశాలపై గేట్స్ చర్చలు
- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సహకారంపై ప్రధానంగా దృష్టి
- ఆర్‌టీజీఎస్ కేంద్రం, ఉండవల్లి పొలాలను సందర్శించనున్న బిల్ గేట్స్
- గేట్స్ ఫౌండేషన్ సహకారంతో సంజీవని ప్రాజెక్టును విస్తరించనున్న ప్రభుత్వం




2లో

# భారత్ 'రుద్ర' రూపం

- పాకిస్తాన్‌పై మరో విజయం
- 61 పరుగులతో టీమిండియా గెలుపు
- ఇషాన్ కిషన్ మెరుపు బ్యాటింగ్
- 'సూపర్--8'కు భారత్ అర్హత

'విక్రమార్కుడు మళ్లీ వెనక్కి వెళ్లి ఆ శవాన్ని భుజాన వేసుకొని మళ్లీ నడక సాగించాడు... చందమామ కథలో బేతాళ ప్రశ్నకు విక్రమార్కుడు సరైన సమాధానం ఇవ్వగానే బేతాళుడు మళ్లీ చెట్టెక్కటం... 'బేతాళ పంచ విశతి'లో మళ్లీ మళ్లీ ఇదే దృశ్యం, ఇదే సంవాదం... భారత్, పాకిస్తాన్ మధ్య వరల్డ్ కప్‌లో మ్యాచ్ అంటే దీనికి సరిగ్గా సరిపోతుంది!

# అజార్ మంత్రి పదవి

# మూడు నెలలే?



## త్వరలోనే మాజీ అవుతారన్న అనుమానాలు

## ఎమ్మెల్యేగా ఓడిన అజారుద్దీన్ కు జూబ్లీహిల్స్

తెలంగాణాలో రేవంత్ రెడ్డి కేబినెట్ లో మంత్రిగా చేరిన అజారుద్దీన్ రాజీనామాకు గడువు దగ్గర పడిందా? ఆయన మంత్రి పదవి మూణ్నాళ్ల ముచ్చటే కానుందా? కేవలం ఆరు నెలల మంత్రిగానే ఆయన మిగిలిపోనున్నారా? అంటే.. ఎక్కువ మంది అవుననే అంటున్నారు. అజార్ ఎమ్మెల్యేగా గెలవకపోవడం, ఎమ్మెల్సీ పదవి కూడా ఆయనకు ఇంకా ఇవ్వకపోవడంతో అందరికీ ఈ అనుమానాలు కలుగుతున్నాయి. పైగా, బీఆర్ఎస్ కీలక నేత హరీష్ రావు చేసిన వ్యాఖ్యలతో ఈ అనుమానాలకు మరింత బలం చేకూరినట్లవుతోంది.

- ఉప ఎన్నికల సమయంలో మంత్రి పదవి
- ఎమ్మెల్సీని చేసి చట్టసభకు పంపుతామని ప్రకటన
- మూడు నెలలు గడిచినా నిర్ణయం తీసుకోని రేవంత్
- దగ్గర పడుతున్న ఆరు నెలల గడువు
- చర్చనీయాంశమైన హరీశ్ రావు వ్యాఖ్యలు

ప్రభాత సూర్య , తెలంగాణ బ్యూరో )



అజారుద్దీన్ కి మంత్రి పదవి వచ్చి మూడు నెలలు మాత్రమే అయింది. అయితే ఆయన ఈ రోజుకీ ఏ చట్ట సభలోనూ సభ్యుడు కారు, రాజ్యాంగం ప్రకారం మంత్రి పదవిలో కొనసాగాలి అంటే ఎమ్మెల్యే గానీ, ఎమ్మెల్సీ గానీ అయి తీరాలి. కానీ అజార్ ను ఇప్పటికీ ఎమ్మెల్సీగా నామినేట్ చేయలేదు. దాంతో ఆయన మంత్రి పదవికి ముప్పు తలెత్తనుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నిజానికి 2023 ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి పోటీ చేసిన అజారుద్దీన్ ఓటమిపాలయ్యారు. ఆ తరువాత రాజకీయంగానూ సైలెంట్ అయ్యారు. కానీ, జూబ్లీహిల్స్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన మాగంటి గోపీనాథ్ మరణంతో ఉప ఎన్నిక వచ్చి అజార్ కు మంత్రి పదవిని తెచ్చింది. ఉప ఎన్నికలో అజార్ ను కాదని.. నవీన్ యాదవ్ కు టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ..

- మిగతా 2వ పేజీలో

## హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం: కేటీఆర్

- కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తున్నారంటూ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
- 34 మున్సిపాలిటీల్లో అధికారం కోసం కాంగ్రెస్ అడ్డదారులు తొక్కుతోందంటూ విమర్శలు
- కౌన్సిలర్లను కిడ్నాప్ చేస్తూ, ప్రలోభాలకు గురిచేస్తోందని కేటీఆర్ ఆరోపణ
- సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసమే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు

రాష్ట్రంలో ఇటీవల ఎన్నికలు జరిగిన మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడిన 34 చోట్ల అధికారాన్ని చేజిక్కించుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. కౌన్సిలర్లను కిడ్నాప్ చేయడం, ప్రలోభ పెట్టడం, ఇళ్లకు పోలీసులను పంపడం, గూండాలను ఉపయోగించడం వంటి చర్యలకు దిగుతోందని ఆయన విమర్శించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోమవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక జరగనున్న నేపథ్యంలో



2లో



## నేనే సీఎం, నేనే మున్సిపల్ మంత్రిని అని చెప్పా

- నేనే రాజు, నేనే మంత్రి అన్న వ్యాఖ్యలపై సీఎం రేవంత్ క్లారిటీ
- మున్సిపల్ ఎన్నికల్లో గెలుపోటములకు నాదే బాధ్యత అని చెప్పా
- కొందరికి ఇది అర్థమైనా స్వీకరించే గొప్ప మనసు వాళ్లకు లేదు
- 90 శాతం ఫలితాలు మాకు అనుకూలంగా వచ్చాయి. -సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానం , ప్రభుత్వ లక్ష్యాలపై స్పష్టమైన ప్రకటన చేశారు. తాను ఎప్పుడూ పాలకుడిగా ప్రవర్తించలేదని, కేవలం సేవకుడిగానే బాధ్యతలు నిర్వర్తిస్తున్నానని ఆయన పునరుద్ఘాటించారు. "నేనే రాజు.. నేనే మంత్రి" అంటూ తాను గతంలో చేసిన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలను తిప్పికొడుతూ, ఆ మాటలకు అసలు అర్థం బాధ్యత స్వీకరించడమేనని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల గెలుపోటములకు తానే బాధ్యత వహిస్తానని ప్రకటించిన నేపథ్యంలో, ప్రజలు 90 శాతం ఫలితాలను

2లో



## ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ 5 ప్రశ్నలు

- అమెరికా వాణిజ్య ఒప్పందంపై మోదీ సర్కార్‌పై రాహుల్ దాడి
- ఈ ఒప్పందం రైతులకు ద్రోహం చేయడమేనని ఆరోపణ
- జీఎం పంటలు, సోయా, పాల రంగాలపై ప్రభావంపై ఆందోళన
- భారత వ్యవసాయంపై అమెరికా పట్టు సాధిస్తుందని హెచ్చరిక

## రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు

- యూఎస్, ఈయూ వాణిజ్య ఒప్పందాలపై కాంగ్రెస్ ఆరోపణలు ఖండించిన అమిత్ షా
- రైతు, పాడి, మత్స్య రంగాలకు పూర్తి రక్షణ కల్పించామని వెల్లడి
- యూపీఏ, ఎన్డీయే వ్యవసాయ బడ్జెట్లను పోల్చిన హోంమంత్రివిషయంపై చర్చకు రావాలంటూ రాహుల్ గాంధీకి బహిరంగ సవాల్



## నేనే సీఎం, నేనే మున్సిపల్ మంత్రిని అని చెప్పా

సామాజిక న్యాయం , దళితుల సాధికారతపై ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మించి మోసం చేసిన వారికి భిన్నంగా, నేడు అదే దళితుడిని అసెంబ్లీ స్పీకర్ స్థానంలో కూర్చోబెట్టామని గుర్తు చేశారు. ఒకప్పుడు దళితులు రాష్ట్రాన్ని నడపలేరని హేళన చేసిన వారే, నేడు అదే దళితుడిని 'అధ్యక్షా' అని పిలిచి మైక్ అడిగే పరిస్థితిని తాము కల్పించామని, ఇది అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన గొప్ప అవకాశమని కొనియాడారు. ప్రభుత్వంలో ఎస్సీ వర్గాలకు 30 శాతం ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు, నలుగురు మంత్రులకు అవకాశం ఇచ్చామని చెప్పారు. 40 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ సమస్యను తాము పరిష్కరించడం వల్లే, నేడు బుడిగ జంగాల వంటి వెనుకబడిన వర్గాలకు ఎంబీబీఎస్ సీట్లు అందుతున్నాయని, ఈ మార్పు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఆయన ఆకాంక్షించారు. రాబోయే 20 ఏళ్లు కూడా తాను పేదల కోసమే పని చేస్తానని, ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు తన సేవలు కొనసాగుతాయని రేవంత్ రెడ్డి వెల్లడించారు. పరిపాలనలో డాక్టర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్ అధికారులుగా పేదల పిల్లలను చూడాలన్నదే తన కల అని, అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం సిద్ధిస్తుందని అభిప్రాయపడ్డారు. గెలిచినప్పుడు విర్రవీగడం, ఓడిపోయినప్పుడు కుంగిపోవడం తన నైజం కాదని, 20 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ ప్రజలకు దూరంగా లేనని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో తనపై బాధ్యత మరింత పెరిగిందని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు అంకితభావంతో పనిచేస్తానని రేవంత్ రెడ్డి ఈ సభ ద్వారా ఉద్ఘాటించారు.

## హంగ్ మున్సిపాలిటీల కోసం కాంగ్రెస్ అరాచకం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. కొత్తగూడెం మున్సిపాలిటీలో సింగరేణి కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే సీపీఐకి మద్దతిస్తున్నట్లు కేటీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి సంస్థను దోచుకోవడంలో కాంగ్రెస్, బీజేపీ రెండూ భాగస్వాములేనని, సంస్థకు నష్టం కలిగించేలా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. సీపీఐకి అనుబంధంగా ఉన్న ఏఐటీయూసీ కూడా కాంగ్రెస్‌తో పొత్తును ఎలా అంగీకరించిందో అర్థం కావడం లేదని, దీని వెనుక ఎలాంటి ఒత్తిళ్లు ఉన్నాయో తెలియదన్నారు. ఎవరు కలిసినా, కలవకపోయినా సింగరేణి కార్మికుల హక్కుల కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని ఆయన తేల్చిచెప్పారు. గతంలో తమ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి, వేలాది మంది గిరిజన యువతకు రాజకీయ అవకాశాలు కల్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు. సుమారు 4.5 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనుల భూ హక్కులను కాపాడామని తెలిపారు.



## భారత్ 'రుద్ర' రూపం

కొలంబో: టి20 ప్రపంచకప్‌లో పాకిస్తాన్‌పై భారత్ తమ ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది. ఇప్పటి వరకు 7--1తో పైచేయి ఉండగా ఇప్పుడు ఎనిమిదోసారి పాక్‌ను విశ్వవేదికపై మట్టికరిపించింది. భారత్ ముందు పాక్ ఏమాత్రం నిలవలేకపోవడంతో ఊహించిన ఫలితమే వచి?చంది. ఆదివారం జరిగిన గ్రూప్ 'ఎ' మ్యాచ్‌లో భారత్ 61 పరుగుల తేడాతో పాకిస్తాను చిత్తు చేసింది. టి20ల్లో పాక్‌పై భారత్‌కు ఇదే అతి పెద్ద విజయం. టాస్ గెలిచి పాకిస్తాన్ ఫీల్డింగ్ ఎంచుకోగా... ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఇషాన్ కిషన్ (40 బంతుల్లో 77; 10 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపు బ్యాటింగ్‌తో చెలరేగగా, సూర్యకుమార్ యాదవ్ (29 బంతుల్లో 32; 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. పాక్ బౌలర్లలో సయీమ్ అయూబ్ 3 వికెట్లు పడగొట్టాడు. అనంతరం పాకిస్తాన్ 18 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూలింది. ఉస్మాన్ ఖాన్ (34 బంతుల్లో 44; 6 ఫోర్లు, 1 సిక్స్) మినహా అంతా విఫలమయ్యారు. వరుసగా మూడో విజయంతో భారత్ 'సూపర్ ఎయిట్స్'కు అర్హత సాధించింది. అహ్మదాబాద్‌లో బుధవారం జరిగే తమ చివరి లీగ్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో భారత్ తలపడుతుంది. ఆసియా కప్ తరహాలోనే తమ నిర్ణయాన్ని కొనసాగిస్తూ ఈ మ్యాచ్‌లో కూడా పాక్ కెపట?టన్ సల్మాన్ ఆఘాకు భారత సారథి సూర్యకుమార్ 'షేక్ హ్యాండ్' ఇవ్వలేదు. భారత్ చేతిలో భారీ ఓటమితో పాకిస్తాన్ 'సూపర్--8' అవకాశాలపై తీవ్ర ప్రభావం పడింది. బుధవారం నమీబియాతో జరిగే మ్యాచ్‌లో పాకిస్తాన్ తప్పనిసరిగా గెలిస్తేనే 'సూపర్--8' దశకు అర్హత సాధిస్తుంది. పాకిస్తాన్ ఓడిపోతే అమెరికా 'సూపర్--8'కు చేరుతుంది.

**అభిశేక్ మళ్లీ డకౌట్...**

పార్ట్ టైమ్ స్పిన్నర్ సల్మాన్ వేసిన తొలి ఓవర్లో వరుసగా మూడు బంతులు పరుగు తీయలేకపోయిన అభిశేక్ శర్మ (0) తర్వాతి బంతికి భారీ షాట్‌కు ప్రయతి?నంచి వెనుదిరిగాడు. టోర్నీలో అతనికి ఇది వరుసగా రెండో డకౌట్. అయితే ఇషాన్ చెలరేగిపోవడంతో జట్టు దూసుకుపోయింది. షాహీన్ అఫ్రిది ఓవర్లో వరుసగా 6, 4 కొట్టిన అతను అబ్రార్ ఓవర్లోనూ 6, 4 కొట్టాడు. పవర్‌ప్లేలో భారత్ 52 పరుగులు చేంది. అనంతరం అబ్రార్ ఓవర్లో వరుసగా మూడు ఫోర్లు కొట్టిన ఇషాన్ 27 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత కూడా దూకుడుగా ఆడిన ఇషాన్‌ను ఎట్టకేలకు 9వ ఓవర్లో పాక్ అవుట్ చేయగలిగింది. ఆ సమయంలో భారత్ స్కోరు 88 అయితే ఇషాన్ ఒక్కడే 76 బాదడం విశేషం! మరోవైపు తిలక్ వర్మ (24 బంతుల్లో 25; 2 ఫోర్లు, 1 సిక్స్) ఇన్నింగ్స్ కాస్త తడబడుతూనే సాగింది. వరుసగా మూడో మ్యాచ్‌లోనూ అతను ఒకే స్కోరు (25) చేశాడు. తిలక్, పాండ్యా (0)లను అయూబ్ వరుస బంతుల్లో అవుట్ చేశాడు. ఈ దశలో సూర్య, శివమ్ దూబే (17 బంతుల్లో 27 నాటౌట్; 3 ఫోర్లు, 1 సిక్స్) కూడా పిచ్ అనుకూలంగా లేకపోవడంతో జాగ్రత్తగా ఆడారు. ఐదో వికెట్‌కు వీరిద్దరు 38 పరుగులు జోడించేందుకు 34 బంతులు పట్టాయి. అఫ్రిది వేసిన చివరి ఓవర్లో దూబే, రింకూ సింగ్ (11 నాటౌట్) కలిసి 2 ఫోర్లు, సిక్స్‌తో 16 పరుగులు రాబట్టారు. భిన్నమైన యాక్షన్‌తో తీవ్ర చర్చను రేకెత్తించిన ఉస్మాన్ తారిఖ్ (1/24) 2 ఫోర్లు మాత్రమే ఇచ్చి అందరికంటే మెరుగైన బౌలింగ్ ప్రదర్శన చేశాడు. తొలి ఓవర్ నాలుగో బంతికి ఫర్హాన్ (0) అవుట్ కావడంతో మొదలైన పాక్ పతనం వేగంగా సాగింది. బుమ్రా వేసిన తర్వాతి ఓవర్లో అయూబ్ (6), సల్మాన్ (4) వెనుదిరగ్గా, అక్షర్ తన తొలి ఓవర్లోనే బాబర్ ఆజమ్ (5)ను బౌల్డ్ చేశాడు. పవర్‌ప్లేలో జట్టు స్కోరు 38/4కు చేరింది. ఉస్మాన్ ఒక్కడే కాస్త పోరాడుతూ కొన్ని చక్కటి షాట్లు ఆడాడు. అయితే 57 బంతుల్లో 103 పరుగులు చేయాల్సిన స్థితిలో ఉస్మాన్‌ను అక్షర్ అవుట్ చేయడంతో పాక్ గెలుపు ఆశలు కోల్పోయింది. చివర్లో షాహిన్ అఫ్రిది (19 బంతుల్లో 23 నాటౌట్; 2 ఫోర్లు, 1 సిక్స్) కొన్ని పరుగులు సాధించినా లాభం లేకపోయింది.

## గూడె బేల్లూరు - మహబూబ్‌నగర్ నాలుగు లైన్ల రోడ్డు

### 3,175 కోట్ల ఖర్చుతో నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం

న్యూఢిల్లీ: కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగానే కర్ణాటకలోని గూడె బేల్లూరు- తెలంగాణలోని మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ. 3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీర రహదారి 167 కింద సుమారు 80 కి.మీ మేర ఈ రోడ్డు నిర్మాణం కానుంది. రాయచూర్, నారాయణపేట, దేవరకద్ర, మహబూబ్ నగర్ మీదుగా హైదరాబాద్‌కు ఉన్న ఈ కనెక్టివిటీకి ఈ కొత్త నాలుగు లైన్ల హైవేను అటాచ్ చేస్తూ నిర్మాణం చేపట్టనున్నారు.దీంతో పాటు హైదరాబాదు పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు సైతం కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దమాసియా బిటాడ నర్సాపూర్మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి 4,584 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే గోతి-త్రిమ్బక్ -- పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం 3320 కోట్ల రూపాయలు కేంద్రం ఖర్చు చేయనుంది. అలాగే రూ. 2,254 కోట్లతో నోయిడా మెట్రో ఆక్వా లైన్ 11.6 కిమి పొడిగింపుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నోయిడా బొటానికల్ గార్డెన్ నుంచి నోయిడా సెక్టార్ 142 వరకు మెట్రో లైన్ పొడిగింపునకు నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యం పెట్టుకుంది. అలాగే రూ. లక్ష కోట్లతో అర్బన్ చాలెంజ్ ఫండ్ కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు రాష్ట్రాలకు రుణసాయం చేయాలని నిర్ణయించింది.

## అజార్ మంత్రి పదవి మూడు నెలలే?

(మొదటి పేజీ తరువాయి)

ఆ నియోజకవర్గంలో అధిక సంఖ్యలో ఉన్న ముస్లింల ఓట్లను రాబట్టుకునేందుకు అజార్ కు మంత్రి పదవి ఇచ్చింది. నిజానికి మైనారిటీలకు కాంగ్రెస్ అన్యాయం చేస్తోందంటూ ఆ ఎన్నికల ప్రచారం సందర్భంగా బీఆర్ఎస్ నేతలు పదే ప దే ఆరోపణలు గుప్పించారు. వారి ఆరోపణల్ని ముస్లింలు సీరియస్ గా తీసుకుంటారన్న భయంతోనే అజార్ కు మంత్రి పదవి ఇచ్చారన్న అభిప్రాయాలూ ఉన్నాయి. ఇదే విషయాన్ని బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు తాజాగా మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో ప్రస్తావించారు. అజార్ మంత్రి పదవి మూణ్ణాళ్ళ ముచ్చటేనని, అందుకే ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదని అన్నారు. మరో మూడు నెలల్లో ఎమ్మెల్సీ కాకపోతే తప్పకుండా మంత్రి పదవి పోతుందని చెప్పారు. అంతేకాదు.. అజారుద్దీన్ మంత్రి పదవి కేసీఆర్ పుణ్యమే అని అన్నారు. అందువల్ల కేసీఅర్ ఫోటోకు అజారుద్దీన్ దండం పెట్టుకోవాలని వ్యాఖ్యానించారు.

**ఎమ్మెల్సీ ఇచ్చేది ఎలా?**

తెలంగాణాలో ఎమ్మెల్సీ పదవులు ప్రస్తుతానికైతే ఖాళీగా లేవు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చిన కేసీఆర్ కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఓ ఖాళీ ఏర్పడినా.. ఆ స్థానానికి ఎన్నికలు ఎప్పుడు జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. కవిత నిజామాబాద్ జిల్లా స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి శాసనమండలికి ఎన్నికయ్యారు. అయితే రాష్ట్రంలో స్థానిక సంస్థలకు పాలకవర్గాల పదవీకాలం చాన్నాళ్ల కిందటే ముగిసింది. కానీ, ఎన్నికల నిర్వహణే పలు కారణాల వల్ల ఆలస్యమవుతూ వచ్చింది. ఇటీవల పంచాయతీ ఎన్నికలు నిర్వహించినా.. శాసనమండలి ఎన్నికల్లో ఓటుహక్కు ఉండే ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు ఇంకా జరగలేదు. మరోవైపు ప్రస్తుతం ఎంపీటీసీ, జడ్పీటీసీలుగా కొనసాగుతున్న వారి పదవీకాలం ముగిసినందున.. వారికి ఓటు వేసే హక్కు ఉండదని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. దీంతో ఆ ఎన్నికలు జరిగేదాకా కవిత రాజీనామా చేసిన ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగే అవకాశం లేదు. ఈలోగా అజారుద్దీన్ మంత్రి అయి ఆరు నెలలు గడిస్తే ఆయన పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. ఇదిలా ఉంటే గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలకు నియామకాలు జరుపుకోవచ్చంటూ సుప్రీంకోర్టు ఇటీవలే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆ కోటాలో అజారుద్దీన్ కు ఎమ్మెల్సీ పదవి ఇచ్చినా గండం గట్టెక్కుతుంది. కానీ, కాంగ్రెస్ నాయకత్వం ఆ విషయాన్ని ఇంకా ఎటూ తేల్చడంలేదు.

**నందమూరి హరికృష్ణ పరిస్థితి వస్తుందా?**

1995లో ఎన్టీ రామారావు తనయుడు నందమూరి హరికృష్ణ మంత్రి పదవి విషయంలో ఇదే జరిగింది. తెలుగుదేశం పార్టీ లో తిరుగుబాటు చోటుచేసుకొని ఎన్టీఆర్ ను ముఖ్యమంత్రి పదవి నుంచి దించేశాక 1995 సెప్టెంబర్ 1న ఆయన అల్లుడు చంద్రబాబునాయుడు సీఎం గా ప్రమాణం చేశారు. అదే సమయంలో తన బావమరిది అయిన హరికృష్ణను రవాణా శాఖ మంత్రిని చేశారు. అప్పటికి హరికృష్ణ ఎమ్మెల్యే కాదు. ఆనాడు ఆంధ్రప్రదేశ్ లో శాసనమండలి కూడా లేదు. దీంతో ఆరు నెలల్లో ఎమ్మెల్యే కావాల్సిన అవసరం ఏర్పడింది. కానీ, అది సాధ్యం కాకపోవడంతో హరికృష్ణ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఇప్పుడు అజారుద్దీన్ కూడా ఇలాగే రాజీనామా చేయక తప్పదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## రేపు ఏపీలో బిల్ గేట్స్ పర్యటన

మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపక అధినేత బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో కీలక రంగాల్లో భాగస్వామ్యంపై చర్చించేందుకు ఆయన తన బృందంతో కలిసి ఏపీకి వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌లతో సమావేశమవుతారు.ఆదివారం అందిన సమాచారం ప్రకారం, సోమవారం ఉదయం 10 గంటలకు బిల్ గేట్స్ సచివాలయానికి చేరుకుంటారు. ముందుగా రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్‌టీజీఎస్) కేంద్రాన్ని సందర్శించి, పాలనలో సాంకేతికత వినియోగాన్ని పరిశీలిస్తారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఇతర మంత్రులు, అధికారులతో బిల్ గేట్స్ బృందం సమావేశమవుతుంది. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఇప్పటికే అమలవుతున్న ప్రాజెక్టులను మరింతగా విస్తరించడంపై ఈ భేటీలో ప్రధానంగా చర్చిస్తారు.

## రైతులకు పూర్తి రక్షణ... రాహుల్ గాంధీ తప్పుదోవపట్టిస్తున్నాడు: అమిత్ షా

అమెరికా, యూరోపియన్ యూనియన్‌లతో భారత్ ఇటీవల కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాల వల్ల దేశంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలను కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రంగా ఖండించారు. రైతుల విషయంలో కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ అబద్ధాలు ప్రచారం చేస్తూ దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ప్రతి ఒప్పందంలోనూ వ్యవసాయం, పాడి, మత్స్య రంగాల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పించిందని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం గాంధీనగర్‌లో దేశంలోనే తొలి సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ ఆధారిత ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పార్లమెంటులో నిలబడి రాహుల్ గాంధీ రైతుల ప్రయోజనాలను కాపాడతామని మాట్లాడటం నవ్వొస్తోందని ఎద్దేవా చేశారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించడంలో కాంగ్రెస్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందని, ఇప్పుడు వాణిజ్య ఒప్పందాల గురించి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఆయన ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో జరిగిన ప్రతి చర్చలోనూ రైతులు, పశు పోషకులు, మత్స్యకారుల ప్రయోజనాలకు ఎలాంటి హాని కలగకుండా సంపూర్ణ భద్రత కల్పించారని హామీ ఇచ్చారు.గత యూపీఏ ప్రభుత్వంతో పోలుస్తూ తమ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి చేసిన మేలును అమిత్ షా వివరించారు. మన్మోహన్ సింగ్ హయాంలో కేవలం రూ. 26,000 కోట్లుగా ఉన్న వ్యవసాయ బడ్జెట్, ప్రధాని మోదీ నాయకత్వంలో రూ. 1,29,000 కోట్లకు పెరిగిందని గుర్తుచేశారు. గత దశాబ్ద కాలంలో కనీస మద్దతు ధరకు ఆహార ధాన్యాల సేకరణ పదిహేను రెట్లు పెరిగిందని తెలిపారు.

## ప్రధాని మోదీకి రాహుల్ గాంధీ 5 ప్రశ్నలు

భారత్-అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, మోదీ ప్రభుత్వంపై తన దాడిని మరింత తీవ్రతరం చేశారు. ఈ ఒప్పందం భారత రైతులకు చేసిన ద్రోహమని ఆరోపిస్తూ, ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రధాని నరేంద్ర మోదీకి ఐదు సూటి ప్రశ్నలు సంధించారు. ఈ వివాదాస్పద ఒప్పందంపై ప్రభుత్వం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ వాణిజ్య ఒప్పందం వల్ల జన్యుపరంగా మార్పు చేసిన (జీఎం) పంటలు, సోయా రైతులపై పడే ప్రతికూల ప్రభావాల గురించి రాహుల్ గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రైతులకు అందుబాటులో ఉన్న రక్షణ కవచాలను కేంద్ర ప్రభుత్వం తొలగిస్తోందని ఆరోపించారు. ఈ ఒప్పందం కేవలం నేటి సమస్య కాదని, భవిష్యత్తులో భారత వ్యవసాయ వ్యవస్థపై మరో దేశానికి దీర్ఘకాలికంగా పట్టును అప్పగించడమేనని ఆయన విమర్శించారు.

## ఆధార్ కార్డు స్వరూపంలో భారీ మార్పులు

### యూఐడీఏఐ కొత్త డిజైన్ ప్రతిపాదన

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా కోట్లాది మంది గుర్తింపు కార్డుగా మారిన ఆధార్ కార్డు స్వరూపంలో భారీ మార్పులు రాబోతున్నాయి. ఆధార్ కార్డు ఫోటోకాపీల ద్వారా జరుగుతున్న మోసాలు, వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) ఈ కీలక మార్పులను ప్రతిపాదించింది. ఈ కొత్త విధానం అమల్లోకి వస్తే, భౌతిక ఆధార్ కార్డుపై ఇకపై వ్యక్తిగత వివరాలు కనిపించవు. ప్రస్తుతం మనం బ్యాంకు ఖాతా తెరిచేందుకు, సిమ్ కార్డు కొనుగోలు చేసేందుకు, ప్రభుత్వ పథకాలు పొందేందుకు ఆధార్ కార్డు ఫోటోకాపీలను ఇస్తున్నాం. ఈ కార్డులపై 12 అంకెల ఆధార్ నంబర్‌తో పాటు పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి అత్యంత సున్నితమైన సమాచారం ముద్రించి ఉంటోంది. ఈ ఫోటోకాపీలు నేరగాళ్ల చేతికి చిక్కితే గుర్తింపు చోరీ (ఐడెంటిటీ థెఫ్ట్), ఆర్థిక మోసాలు జరిగే ప్రమాదం ఎక్కువగా ఉందని యూఐడీఏఐ గుర్తించింది. ఈ సమస్యను అధిగమించేందుకు, కొత్తగా జారీ చేయబోయే ఆధార్ కార్డులపై కేవలం కార్డుదారుడి ఫోటో, ఒక ప్రత్యేకమైన ఎన్‌క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్ మాత్రమే ప్రదర్శించాలని యూఐడీఏఐ యోచిస్తోంది. ఆధార్ నంబర్, చిరునామా వంటి వివరాలన్నీ ఈ క్యూఆర్ కోడ్‌లో భద్రంగా నిక్షిప్తమై ఉంటాయి.

# ఘనంగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలు



**యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 15(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల దాతర్ పల్లి గ్రామ పంచాయతీలోని మైలార్ గడ్డ తండాలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా బంజారా నాయకులు బిగ్ బండాయి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలార్ గడ్డ తండా శ్రీ సేవాలాల్ బంజారా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు ధీరావత్ ఉపేందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో లంబాడీలు అని ఆంధ్రప్రదేశ్ లో సుగాలి అని ప్రపంచంలో బంజారాలు అని పిలుస్తారు. సేవాలాల్ మహారాజ్ ని తలుచుకోకుండా మా తండాలో ఈ కార్యమైనా సేవాలాల్ మహారాజ్ తలుచుకొని పనిచేస్తే మంచి జరుగుతుందని మా సేవాలాల్ మహారాజ్ 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లా గుత్తి సమీపంలోని రాంజీ నాయక్ తండలో జన్మించారు అతని తండ్రి భీమా నాయక్ తల్లి ధర్మాన్ని బాయ్ సేవాలాల్ నాయక్ బంజారాలను చైతన్యం పరిచి మార్గంలో నడిపించాడు బంజారాల హక్కుల కోసం నైజాం రాజులతో బ్రిటిష్ వాళ్ళతో పోరాడాడు సేవాలాల్ మహారాజ్ తన జీవితం మొత్తం బ్రహ్మచారిగా ఉండి శ్రీ జగదాంబ మాతకు తన జీవితాన్ని అంకితం చేశాడు ఆ సేవాలాల్ మహారాజ్ జగదాంబ భక్తుడు అని మా పూర్మీకులు చెప్తుండేవారు ఆదివారం శ్రీ సేవాలాల్ మహారాజ్ 287 జయంతి మా మైలారగడ్డ తండలో మాబంజారా వాసుల అందరం కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధీరావత్ నరసింహా నాయక్, హమ్ రైతు యూత్ అధ్యక్షులు ధీరావత్ నవీన్ నాయక్, మైలార్ తండా బంజారా వాసులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగా శివరాత్రి వేడుకలు

## జగంగూడలో శివనామ స్మరణతో మారుమోగిన శివక్షేత్రం



**శామీర్‌పేట్, ఫిబ్రవరి 15(ప్రభాత సూర్య):** హర హర మహాదేవ... శంభో శంకర అంటూ భక్తుల శివనామ స్మరణతో మండలంలోని శైవక్షేత్రాలు మారుమోగాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శామీర్‌పేట్ మండల పరిధిలోని జగన్‌గూడ గ్రామంలోని శివాలయాల్లో భక్తులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచే ఆలయాల్లో భక్తుల రద్దీ ప్రారంభమైంది. ఆలయ అర్చకులు శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో పరమేశ్వరుడికి పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం తదితర విశేష పూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అభిషేకాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడగా, శివనామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వంగపల్లి అంజయ్య స్వామి ...



**ఆలేరు ఫిబ్రవరి 15 ప్రభాత సూర్య.:** ఆలేరు నియోజకవర్గం కాచారం శ్రీ గౌరీ రేణుకా వాసవి బసవ లింగేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆదివారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వం కలిసి వారికి శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అన్నారు. అలాగే ఇటీవల కాచారం శ్రీ గౌరీ రేణుక వాసవి బసవలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ఆలయ వార్షికోత్సవ వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక మాత కళ్యాణం ప్రసాదం అందజేయడం జరిగిందని తెలిపారు.

## సేవాలాల్ జయంతి, మహా శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న

# మియాపూర్ కాంగ్రెస్ నాయకులు..



**మియాపూర్ ప్రభాత సూర్య :** ఆదివారం రోజున బంజారా ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి మహోత్సవాల సందర్భంగా మియాపూర్ ఎం ఏ నగర్ సేవాలాల్ అసోసియేషన్ మియాపూర్, నడిగడ్డ తండా సేవాలాల్ అసోసియేషన్ ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమాల్లో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరియు టీపీసీసీ జనరల్ సెక్రటరీ జగదీశ్వర్ గౌడ్ , యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ తమ బృందంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ సేవా తత్వం, సమానత్వ భావన, సామాజిక న్యాయం పట్ల ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకుంటూ, సమాజ అభ్యున్నతి దిశగా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాలకు ఆహ్వానించి గౌరవించిన సేవాలాల్ అసోసియేషన్ ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే పవిత్రమైన మహాశివరాత్రి సందర్భంగా మియాపూర్, జేపీ నగర్ ల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి కార్యక్రమాల్లో కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వేశ్వరుడు పరమేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరికీ మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. మహా శివరాత్రి ఆధ్యాత్మిక చైతన్యానికి, నియమ నిష్ఠలకు, ధార్మిక విలువలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, సమాజంలో ఐక్యత, సౌహార్దత, సేవాభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో టీపీసీసీ లేబర్ సెల్ ఉపాధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి, నాయకులు వీరేందర్ గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, రవి కుమార్, రవీందర్ రెడ్డి, వంశీ, ప్రవీణ్, సాయి నిఖిల్, రత్నాచారి, నాగసాయి, లాలయ్య ,తదితర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# సేవాలాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న బీ ఆర్ ఎస్ నాయకులు

**మాదాపూర్ ప్రభాత సూర్య :** బంజారా ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి మహోత్సవాల సందర్భంగా మాదాపూర్ లో నీ చందా నాయక్ తండా లో లాలూ నాయక్ ఆధ్వర్యంలో ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమాల లో బీ ఆర్ ఎస్ పార్టీమాదాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిధిగా పాల్గొన్ని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంత్ సేవాలాల్ మహారాజ్ సేవా తత్వం, సమానత్వ భావన, సామాజిక న్యాయం పట్ల ఆయన చూపిన మార్గాన్ని స్మరించుకుంటూ, సమాజ అభ్యున్నతి దిశగా ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో ఆహ్వానించి గౌరవించిన సేవాలాల్ అసోసియేషన్ ప్రతినిధులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో తాండవాసులు భక్తులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పరమ శివుని కృపతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలి



## మనకు ఎంత శక్తియుక్తులు ఉన్నప్పటికీ దేవుడి కృప లేనిది ఏది చేయలేం

## పుల్లెంల గ్రామ శివాలయ అభివృద్ధికి సహకరిస్తా

## కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**చండూరు, ఫిబ్రవరి 15(ప్రభాత సూర్య):** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చండూరు మండలం పుల్లెంల గ్రామంలోని శివాలయంలో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ... తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి తో కలిసి పుల్లెంల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు .. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి కళ్యాణ ప్రక్రియను ప్రారంభించారు.. పురాతన ఆలయ అభివృద్ధికి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద 10 లక్షల ఆర్థిక సహాయం చేస్తానని ప్రకటించారు... ప్రభుత్వం తరపున ఆలయానికి రావడానికి సిసి రోడ్డు పనులు ఆలయ ప్రాంగణంలో అభివృద్ధి పనులు చెప్పడతామన్నారు... మనకు ఎన్ని శక్తియుక్తులు వున్నా దేవుడి దయ లేనిది ఏమీ చేయలేమన్నారు.. ఆ పరమశివుని కృపతో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు....



# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 171 వారం అన్నదానం....



**చందానగర్ ప్రభాత సూర్య :** హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం 171వ వారం అన్న ప్రసాదం స్థానికుల తో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు...ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## జైన మందిరం వద్ద టాంగా ( గుర్రాపు బండి) నడిపి సందడి చేసిన బీర్ల అయిలయ్య దంపతులు...

ఆలేరు నియోజకవర్గంలో ప్రజలతో మమేకమవుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జైన మందిరం సమీపంలో టంగా నడుపుతూ సందడి చేశారు. స్థానికులతో కలసి స్నేహపూర్వకంగా ముచ్చటిస్తూ, వారి సమస్యలు తెలుసుకుంటూ ఆయన ఆప్యాయంగా గడిపారు.టంగా ఎక్కి స్వయంగా నడిపిన ఆయనను చూసి ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. నాయకుడు తమ మధ్య సాధారణ వ్యక్తిలా కలిసిమెలిసి ఉండడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఆయన వివరించారు.స్థానికులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలుకుతూ తమ అభినందనలు తెలిపారు.

## భిక్షపతి నగర్ శివాలయం లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు....



మియాపూర్ ప్రభాత సూర్య : మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆఫీస్ పెట్ పరిధిలోని భిక్షపతి నగర్ శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బస్తి ప్రముఖులు బుజ్జన్న , నర్సింగ్ మరియు బస్తి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శివుని కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## చండూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీదేవి శ్రీ కాశీవిశ్వేశ్వర దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు



**గట్టుపల్ ప్రభాత సూర్య ఫిబ్రవరి15:**నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండలంలోని.నామాపురం గ్రామంలో వెలిసిన పురాతన శ్రీ కాశి విశ్వేశ్వర శివాలయం 2017 నూతననిర్మాణం హైదరాబాద్ వాస్తవ్యులు పొద్దుటూరి వీరేశంగుప్త ధర్మపత్రి శైలజ గుప్తా నిర్మాణం చేయించారు. నాటి నుండి నేటి వరకు శివరాత్రి పర్వదిన పండుగ సందర్భంగా నిర్వహిస్తూ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కొంగు బంగారముగా ఫిలాసలుతున్నది. ఈ సందర్భంగా చండూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీదేవి వారి భర్త శ్రవణ్ కుమార్ తల్లి గారలు అదేవిధంగా గట్టుప్పల మండల తాసిల్దార్ కే రాములు గట్టుప్పల మండల హెడ్ క్వార్టర్ సర్పంచ్ నామనీ జగన్నాథం పాల్గొని ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు శివరాత్రి పర్వదిన పండుగ సందర్భంగా చండూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీదేవి భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మారుమూల గ్రామంలో ఎలాంటి దేవాలయం నిర్మించడం ఎంతో గొప్ప విశేషమని నిర్మాణ దాతలను కొనియాడారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తునపాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచుకట్ల సంపత్ మాట్లాడుతూ. శివరాత్రి రోజున సాయంత్రం 11,116 దీపోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి గుడి నిర్మాణదాత పొద్దుటూరి వీరేశం గుప్త ధర్మపత్ని శైలజ గుప్త గారెలు పాల్గొని శ్రీ కాశీ విశ్వేశ్వర శివలింగానికి రుద్రాభిషేకాలు నిర్వహించి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందిస్తారు. ఈ కార్యక్రమంలో నామాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ భీమనపల్లి రామయ్య, తేరేటుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ సింగం వెంకటేశ్వర్లు, తేరేటుపల్లి మాజీ సర్పంచ్ మల్ల శ్రీశైలం, కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం నామాపురం మాజీ మండల ప్రాదేశిక సభ్యులు భీమనపల్లి రాములు గ్రామ ఉపసర్పంచ్ కంచుకట్ల సుదర్శన్, మాజీఉప సర్పంచ్ సురిగి యాదయ్య, మహేశ్వరం సురేష్ , మహేశ్వరం డాక్టర్ రాపోలు ఆంజనేయులు,, మారోజు వెంకటాచారి మహాలక్ష్మి దేవాలయం ఉత్సవ చైర్మన్, చెనగోని యాదయ్య మహాలక్ష్మి దేవాల యం మాజీవైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షులు జాజుల యాదయ్య గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.





# పలు శివాలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే దంపతుల ప్రత్యేక పూజలు

**ఆలేరు, ఫిబ్రవరి 15 (ప్రభాత సూర్య):** ఆలేరు మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో మహాశివరాత్రి సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనితతో కలిసి కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాలలో అభిషేకాలు, రుద్రాభిషేకాలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని పరమేశ్వరుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే దంపతులను శాలువాలతో సన్మానించి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శర్బనాపురం ఆలయ చైర్మన్ చామల రవీందర్ రెడ్డి,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సతీమణి సుజాత, సుశీలాదేవి ఫౌండేషన్ చైర్మన్ జనగామ నరసింహారెడ్డి, కొల్లూరు గ్రామ సర్పంచ్ జనగాం సుధాశ్రీ పాల్ రెడ్డి, ఉప సర్పంచ్ గాజుల దశరథ యాదవ్,శర్బనాపురం సర్పంచ్ నర్సయ్య, ఉప సర్పంచ్ మౌనిక,కాంగ్రెస్పార్టీ మండల అధ్యక్షుడు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపీపీ గంధమల అశోక్, మాజీ ఎంపిటిసి ఆరే ప్రశాంత్ గౌడ్, బుగ్గ నవీన్,శర్బనాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు సైదాపురం సురేష్,గ్యాదపాక రాజు మధు తదితరులు పాల్గొన్నారు.

## బి.ఆర్.ఎస్ నేత రవియాదవ్ కి మా సంపూర్ణ మద్దతు.. ముదిరాజ్ సంఘం నాయకులు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఐదు బస్తీల ముదిరాజ్ సంఘం నాయకులు ఆదివారం రోజు బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి ఉమ్మడి మూడు డివిజన్ ల ఇంచార్జ్ మారబోయిన రవియాదవ్ ని మసీద్ బండలోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఈ వచ్చే కార్పొరేటర్ ఎలక్షన్ ల లో బిఆర్ఎస్ పార్టీకి గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పదంలో నడిపించిన కేసీఆర్ సార్ కి బిఆర్ఎస్ కి సపోర్ట్ చేసి గెలిపించుకుంటాం అని రాబోయే జిహెచ్ఎంసి ఎలక్షన్లలో టిఆర్ఎస్ పార్టీ నుండి కార్పొరేటర్ గా మారబోయిన రవియాదవ్ ని గెలిపించుకుంటామని తీర్మానం చేశారు. రవియాదవ్ కి ముదిరాజ్ ముద్దుబిడ్డ పోరాటయోధుడు పండుగ సాయన్న చిత్ర పటం ను బహుకరించారు.ఈ కార్యక్రమంలో సాయినందన్ ముదిరాజ్,కృష్ణ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, రాజు ముదిరాజ్, రాజ్ కుమార్ ముదిరాజ్, అంజయ్య ముదిరాజ్, సురేష్ ముదిరాజ్, మందుల మల్లేష్ ముదిరాజ్, నాగరాజు ముదిరాజ్, ఈశ్వరయ్య ముదిరాజ్, చంద్రయ్య ముదిరాజ్, నవనీత్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్, విజయ్ ముదిరాజ్, సాయి కిరణ్ ముదిరాజ్, రమేష్ ముదిరాజ్ అర్.హేమంత్ కుమార్ ముదిరాజ్, ధనుంజయ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం శ్రీ గణేష్ దేవాలయంలో కూచిపూడి క్లాసికల్ డాన్స్ కార్యక్రమం



**పటాన్చెరు ఫిబ్రవరి 15, ప్రభాత సూర్య :** మండలంలోని శ్రీ గణేష్ దేవస్థానం రుద్రారం గ్రామంలో శివరాత్రి మహోత్సవం సందర్భంగా మన దేవస్థానంలో శ్రీ గణపతి శివరామ భజన మండలి అధ్యక్షులు ముక్క గళ్ళ ఆంజనేయులు గ్రూప్ చే భోజనా కార్యక్రమం మరియు తన్వి డాన్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే భరతనాట్యం కూచిపూడి క్లాసికల్ డాన్స్ చేయడం జరిగినది. మరియు సాయంత్రం 6 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరుపబడుతున్నది. శివరాత్రి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగినది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు సమకూర్చడం జరిగినది. ఇట్టి కార్యక్రమాల్లో ఆలయ ఈవో ఎం లావణ్య మరియు ఆలయ చైర్మన్ ఏ హరిప్రసాద్ రెడ్డి గారు ఆలయ కమిటీ సభ్యులు దేవస్థానం అర్చకులు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



## చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ పదవి బీసీలకే కేటాయించాలి

### బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుల వీరమళ్ళ కార్తీక్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 15(ప్రభాత సూర్య): చౌటుప్పల్ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా, అందులో 12 మంది బీసీ వర్గాలకు చెందిన అభ్యర్థులు కౌన్సి లర్లుగా విజయం సాధించడం విశేషం. ఇది పట్టణంలో బీసీల ప్రజాబలం, విశ్వాసాన్ని స్పష్టంగా తెలియజేస్తుందని బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్ అన్నారు. గతంలో కూడా బీసీలకు చైర్మన్ పదవి కేటాయించగా పట్టణ అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారని నాయకులు గుర్తుచేశారు. ఇప్పుడు కూడా మెజారిటీ కౌన్సిలర్లు బీసీలే కావడంతో చైర్మన్ పదవి బీసీలకే ఇవ్వడం ప్రజాస్వామ్యానికి అనుగుణమని వారు తెలిపారు.బీసీలకు సముచిత ప్రాతినిధ్యం ఇవ్వడం సామాజిక న్యాయం పరిరక్షణలో భాగమని, ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.బీసీలు ఎప్పుడూ ప్రజాసేవలో ముందుంటారని, పట్టణ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తారని వారు పేర్కొన్నారు. జనాభాలో గణనీయమైన శాతం ఉన్న బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వడం సామాజిక న్యాయం కింద అవసరమని అన్నారు."12 మంది బీసీ కౌన్సిలర్లు గెలిచారు -- చైర్మన్ పదవి కూడా బీసీలకే రావాలి" అని బీసీ యువజన సంఘం స్పష్టం చేసింది.

## రామపంచాయతీ సిబ్బంది జనగాం భాగ్యమ్మ మృతికి సంతాపం తెలిపి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి 15(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది జనగాం భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. వారి మరణ వార్త తెలుసుకోని వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి. అలాగే దాన సంస్కారాలకు గ్రామపంచాయతీ నుండి 10,000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, వార్డ్ మెంబర్లు సభావత్ రఘు, సింగపంగా ప్రశాంతి రమేష్, మాజీ వార్డ్ మెంబర్ చెరుకుపల్లి భాస్కర్, బద్దల మురళి యాదవ్, పెద్దగోని గిరి, కొండ్రెడ్డి నరసింహ, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చేయి చేయి కలుపుదాం మైనింగ్ మాఫియా నుండి

# ఉప్పలగట్లను కాపాడుకుందాం





**గట్టుపల్ ప్రభాత సూర్య ఫిబ్రవరి15:**అనేక పోరాటాల ద్వారా గట్టుప్పల్ మండలం ఏర్పడినది. పోరాటాలు ఈ ప్రాంతానికి కొత్తేమీ కాదు గట్టుప్పల్ గ్రామానికి నామకరణం కావడానికి ప్రధాన కారణం ఉప్పలగట్లు కొండల ఆధారంగానే గట్టుప్పల గ్రామముగా నామకరణం జరిగినది పూర్వీకులు చెబుతూ ఉంటారు. గట్టుపై వెలిసిన వీరభద్ర స్వామి దేవాలయము ఒక ప్రత్యేకత ఎంతో ఎత్తయిన ఈగట్టుపైన కోనేరుకు ఒక ప్రాముఖ్యత ఉన్నది. ఏ కాలంలోనైనా కోనేరులో నీరు సమృద్ధిగా దొరుకుతుంది చుట్టుపక్కల గ్రామాలు గట్టుప్పల తేరటి పల్లి , నామాపురం అంతంపేట సోమరాజు గూడెం తండాలు మరియు లచ్చమ్మగూడెం గ్రామాల భక్తులు శివరాత్రి రోజు గట్టుపై ఉన్న వీరభద్ర స్వామిని దర్శించుకొని ఉపవాస దీక్షలు చేస్తారు. ఈమధ్యకాలంలో స్థానిక మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత నిధులనుండి కొంతమేరకు అదేవిధముగా గట్టుప్పల గ్రామస్తులు వారి కులదైవమైన వీరభద్రుడు ఉప్పలగట్టు వెలిసినారు కావున పైకి వెళ్లి దర్శించుకోవడానికి అనేక ఇబ్బందులు పడేవారు. వారందరూ కలిసి సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో బీటీ రోడ్డు వేసుకున్నారు. రోడ్డు సౌకర్యం కలగడంతో భక్తులు పైకి కాలీనడక ద్వారా మోటార్ సైకిల్ ద్వారా కార్ల ద్వారా వెళుతున్నారు. ఎంతో హాలాధకరమైన ప్రాంతము విశాలమైన ప్రదేశము కొండపైనే ఉపవాస దీక్షలు చేసిన భక్తులకు భోజన వసతులను కూడా దేవాలయ కమిటీ వారు ఏర్పాటు చేస్తారు. గత రెండు మూడు సంవత్సరాలుగా రహదారి సౌకర్యంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తండోపతండాలుగా వెళ్లి వీరభద్రుని దర్శనం చేసుకుంటున్నారు. కానీ మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందముగా గుట్టల బకాసురులు మైనింగ్ మాఫియా కన్నులు ఉప్పలగట్లపై పడ్డాయి .ఇక్కడ కంకర మిషన్ ఏర్పాటు చేసుకోవడానికి నల్గొండ గనులశాఖ నుండి అనుమతులు పొందారని తెలిసినది. దీనిద్వారా ఈ ప్రాంతం మొత్తము బాంబుల మోతలతో కంకర దుమ్ముతో పర్యావరణము కాలుష్యం అవడమే కాకుండా జీవరాశులకు నిలయమైన గుట్టలు కనుమరుగై ఉప్పలగట్టు నామకరణాన్ని మార్చే విధంగా భవిష్యత్తు ఉండబోతుందనేది నేను ఈసందర్భంగా హెచ్చరిస్తున్నాను. కొంతమంది చరిత్ర హీనులు చరిత్ర తెలుసుకోకుండా పర్యావరణ వినాశనానికి పూనుకొని కంకర మిషన్ ఏర్పాటు చేయుటకు అనుమతులను పొందారు. ప్రభుత్వం వెంటనే ఈయొక్క అనుమతులను రద్దుచేసి పర్యావరణాన్ని కాపాడాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఇవ్వాలని ఉప్పలగట్లను కాపాడాలని గుట్టలను రక్షించుకోవాలని కోరుతూ కంచుకట్ల సుభాష్ రాష్ట్ర కన్వీనర్ ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. చేయి చేయి కలుపుదాం మైనింగ్ మాఫియా నుండి ఉప్పలగట్టులను కాపాడుకుందాం, ఉప్పల గట్లచుట్టూ ఉన్న గ్రామాల ప్రజలు వీటిని కాపాడుకోవాలని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను .అదేవిధంగా ఎన్నో కుటుంబాలు మేకలను గొర్లను మేపుకుంటూ జీవనాధారం పొందుతున్నారు. ఎవరో ఒక మైనింగ్ మాఫియాను పోషించడానికి గుట్టలను అనుమతిస్తే ఉద్యమాలు చేసి కాపాడుకుందామని ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించాలని తెలియజేస్తున్నాను.

# మున్సిపల్ చైర్మన్ ,వైస్ అభ్యర్థుల ఎంపిక ఎమ్మెల్యే నిర్ణయమే కీలకం

## వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం తర్వాత నిర్ణయం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15:-( ప్రభాత సూర్య) :** మిర్యాలగూడ మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థుల ఎవరనేది నామినేషన్ ఆఖరు నిమిషం వరకు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎలా సస్పెన్స్ లో ఉంచారో చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థుల పేర్లు కూడ ముందే ప్రకటించకుండా ఎన్నిక సమావేశంలోనే తేల్చనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో 48 వార్డులలో 31వార్డులు కాంగ్రెస్ గెలిచి పెద్ద పార్టీగా ఉన్నది. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులు వారికే వరించనున్నాయి. చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థుల ఎంపికలో ఎవరేమి చెప్పిన ఎమ్మెల్యే నిర్ణయమే కీలకం. మరి ఎమ్మెల్యే మదిలో ఎవరున్నారో సన్నిహితులకు కూడ అర్థం కావడం లేదు. ఎన్నికలకు ముందు ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన గుడిపాటి నవీన్ ను చైర్మన్ చేస్తామని అని అన్నారని అయితే చైర్మన్ పదవి జనరల్ మహిళకు రిజర్వేషన్ కావడంతో ఆయనకు అవకాశం చేజారింది. ఆయన సతీమణి శిరీష 41వ వార్డు నుండి గెలుపొందడం, అదేవిధంగా ఎమ్మెల్యే




బిఎల్ఆర్ వెన్నంటి ఉన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి సతీమణి 17వార్డు కౌన్సిలర్ నూకల కవిత పేరు కూడ ప్రముఖంగా వినవస్తుంది. గతంలో వార్డు కౌన్సిలర్ గా ఉన్న తర్వాత ప్రభుత్వ ఉద్యోగం రావడంతో ఉద్యోగిగా ఉన్న వ్యక్తి ఉద్యోగానికి రాజీనామా చేసి పోటీల్లో గెలిచి ఉన్నారు. చైర్మన్ అభ్యర్థి అని ఎన్నికలు జరగక ముందు ప్రచారంలో ఉన్న డిసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు పోటీ చేసే అవకాశం దక్కక పోవడం ఆయన సతీమణి పోటీ చేసి 31వ వార్డు నుండి చిలుకూరు సుధా గెలుపొందడంతో ఆమె కూడ ఆశిస్తున్నారు. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి వెంకటేష్ 40వ వార్డు కౌన్సిలర్ మిట్టపల్లి శ్రీదేవి కూడ ఆశావహుల్లో చేరారు. ఇదే విధంగా ఎస్సీలు మాకు చైర్మన్ పదవి దక్క లేదని ఆ సామాజిక వర్గం కోరుతుండగా బీసీలు బిసి మహిళకు చైర్మన్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్యేను విన్నవించుకున్నారు. కౌన్సిలర్ అభ్యర్థులను ఏ విధంగా ప్రకటించారో అదేవిధంగా మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలోనే ఎన్నికల అధికారి సమక్షంలోనే చైర్మన్, వైస్ చైర్మన్ అభ్యర్థుల పేర్లు కౌన్సిల్ ఎక్స్ ఆఫీషియో సభ్యులుగా హాజరై ఎమ్మెల్యే బిఎల్ఆర్ యే ప్రతిపాదిస్తారని తెలిసింది. ఎమ్మెల్యే బిఎల్ఆర్ మదిలోని మాట పసి గట్టడం కష్టతరమేనని రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

## టీటీడీ జెఈఓ శరత్ నాయక్ కు సన్మానం

**మిర్యాలగూడ , ఫిబ్రవరి 15:-( ప్రభాత సూర్య) :** తిరుమల తిరుపతి దేవస్థానం జూనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆడావత్ శరత్ నాయక్ ఆదివారం స్వగ్రామం దామరచర్ల మండల కేంద్రానికి రాగా బంజారా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి పేరుతో గల శాలువా,పూలదండ, టవల్స్ తో ఘనంగా సన్మానించారు. తెలంగాణకు చెందిన విశ్రాంత ఐఏఎస్ అధికారికి తిరుమల తిరుపతి దేవస్థానం జాయింట్ ఎగ్జిక్యూటివ్ అధికారి(జెఈఓ)గా నియామకం చేయడం ఆయన సమర్థతకు, పనితనానికి నిదర్శనమని అన్నారు. ఒక గిరిజన అధికారికి ఉన్నతమైన టీటీడీ జెఈఓగా ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు నియమించడం హర్షణీయమన్నారు. జేఈవోగా నియామకమైన శరత్ భవిష్యత్తులో టీటీడీలో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు స్కైలాబ్ నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు జైత్రం నాయక్, డాక్టర్ జితేందర్, సైదా నాయక్, బంజారా సంఘం నాయకులు సీతారాంనాయక్, మాతృనాయక్, రఘునాయక్, బన్సీలాల్ నాయక్, గణేష్ నాయక్ పాల్గొన్నారు.



# శభాష్ పోలీస్!

**వల్లాపురం జాతరలో ట్రాఫిక్ సమస్యను సమర్థంగా పరిష్కరించిన ఎస్సై అశోక్ కుమార్**


**వల్లాపురం జాతరలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం**

**ఎస్సై అశోక్ కుమార్ చొరవతో సాఫీ అయిన రాకపోకలు**

ముదిగొండ /ప్రభాత సూర్య: ముదిగొండ మండలం వల్లాపురం జాతర సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో కిలోమీటరు మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడి తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. వాహనాలు గంటకు పైగా నిలిచిపోవడంతో భక్తులు అసౌకర్యానికి గురయ్యారు. ఈ విషయం తెలియగానే అశోక్ కుమార్ తన పోలీస్ సిబ్బందితో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా స్వయంగా రోడ్డుపై నిలబడి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.



నిలిచిపోయిన వాహనాలను క్రమంగా క్లియర్ చేసి, రాకపోకలు సాఫీగా సాగేలా సమర్థవంతమైన చర్యలు చేపట్టారు.పోలీసుల సత్వర చొరవతో జాతర ప్రాంతంలో సాధారణ పరిస్థితి నెలకొనగా, భక్తులు ఊపిరి పీల్చుకున్నారు. ట్రాఫిక్ సమస్యను సమర్థంగా పరిష్కరించిన ఎస్సై అశోక్ కుమార్‌కు మరియు ఆయన సిబ్బందికి జాతరకు వచ్చిన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసేవలో అంకితభావంతో విధులు నిర్వహించిన పోలీసుల నిబద్ధత ప్రశంసనీయం అని పలువురు అభిప్రాయపడ్డారు.




## రాచకొండను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా: కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**సంస్థాన్ నారాయణపూరశీ, ఫిబ్రవరి 15(ప్రభాత సూర్య):** సంస్థాన్ నారాయణపూరశీ మండలం రాచకొండ గ్రామంలో రాచకొండ పర్యాటక ఉత్సవాలు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో తన సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి తో కలిసి పాల్గొన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ... చారిత్రక శివాలయంలో పంచామృతాలతో అభిషేకాలు జరిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు... రాచకొండ ప్రాంతం ఎన్నో దశాబ్దాల క్రితమే ఒక రాజ్యానికి రాజధాని కేంద్రంగా వెలసిల్లిందని ఈ ప్రాంతమంతా నాటి నుండే శైవ క్షేత్రాలతో ఆధ్యాత్మికతను సంతరించుకుందని గుర్తు చేశారు. శైవం విరాజిల్లిన ఈ ప్రాంతం లో నాటి చారిత్రక ఆధ్యాత్మిక శోభను మళ్లీ తిరిగి తీసుకురావడానికి నా సాయశక్తులా కృషి చేస్తానన్నారు.. రాబోయే కాలంలో రాచకొండ ప్రాంతాన్ని చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు...

## న్యాయవాది ఖదీర్ హత్య ఆమానుషం

**ఐలు మిర్యాలగూడ అధ్యక్షులు పరమేష్**



**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15:-( ప్రభాత సూర్య) :** రంగారెడ్డి జిల్లా అత్తాపూర్‌లో న్యాయవాది ఖదీర్ దారుణ హత్యను ఆదివారం ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ యూనిట్ తీవ్రంగా ఖండించింది.సులేమాన్ నగర్‌లోని కార్యాలయంలో ఉన్న న్యాయవాది ఖదీర్‌పై దుండగులు దాడి చేసి హతమార్చడాన్ని ఐలు మిర్యాలగూడ అధ్యక్షులు పరమేష్ పూసపాటి ఖండిస్తూ నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ఆమోదించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఘటనపై ఐలు జిల్లా కమిటీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ, మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.కార్యక్రమంలో లాయర్స్ యూనియన్ మిర్యాలగూడ అధ్యక్షులు పరమేష్ పూసపాటి, అంజయ్య, భవాని, రాజేష్, రమేష్ నాయక్, నాగరాజు, ఆర్.సైదులు, రామచంద్రులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ , లేదా వైస్ చైర్మన్ పదవి బిసి మహిళకు ఇవ్వాలి: బిసి జెఎసి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 15:-( ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణంలో బీసీ వర్గాల ఆశయాలు, ఆకాంక్షలు ప్రతిబింబించాలంటే మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ మహిళకే ఇవ్వాలి అనే గట్టి నినాదంతో ఆదివారం సుమారు 500 మందికి పైగా బీసీ వర్గాల నాయకులు, వార్డు నాయకులు, యువత, ప్రజలు ఐక్యంగా మిర్యాలగూడ క్యాంపు ఆఫీసుకు ర్యాలీగా వచ్చారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మా రెడ్డికి అన్ని బీసీ వర్గాలు, వార్డు నాయకులు బీసీ మహిళకు మున్సిపల్ చైర్మన్ పదవి ఇవ్వాలనే డిమాండ్‌తో వినతి పత్రం సమర్పించారు. పద్మశాలి సంఘం తరపున 31వ వార్డు కౌన్సిలర్ చిలుకూరు సుధా బాలుకు ఇవ్వాలని, 30వ వార్డు కౌన్సిలర్ ఎ.విజయ గిరిధర్ కు ఇవ్వాలని నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, మున్నూరు కాపులకు ఇవ్వాలని ఆ సంఘం నాయకులు వేర్వేరుగా ఎమ్మెల్యే ను కలిసి వినతిపత్రాలు సమర్పించారు.



# బోగ్ బండరో కార్యక్రమం లో పాల్గొన్న కడప గండితండా గ్రామ సర్పంచ్ రాము నాయక్





**సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 15(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం కడపగండి తండాలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జన్మదిన వేడుకలు రంగా రంగా వైభవంగా నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కడప గండి తండా సర్పంచ్ రాము నాయక్ మాట్లాడుతూ బంజారా వంశంలో ధైర్యం, సాహసం కలిగించి, ఆధ్యాత్మిక కిరణాలు ప్రసరింప చేయడానికి జన్మించిన మహనీయుడు సంత్ సేవాలాల్.1739లో అనంతపురం జిల్లా గుత్తి మండలం రాంజీ నాయక్ తండాలో జన్మించాడు సప్త మాతృకలైన తుల్జా భవాని, మంత్రాల భవాని, సీతలా భవాని, హింగలా మాత, కంకాళి భవాని దోలాంగల్ భవాని, దండి భవాని, మేరా మా మా తల ఆశీస్సులతో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మించెను.ఏక్ జాత్, ఏక్ వాత్, ఏక్ సాత్ అనే ఆలోచన తో ప్రజలను కలిపిన సంఘటనా శీలి. విద్య, ఉద్యోగ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించాలని, పూర్వీజులు అందించిన విలువలు, సంప్రదాయం మరిచిపోవద్దని చాటిన మహాత్ముడు. తండ్రి రామావత్ భీమ్ నాయక్, తల్లి ధర్మణి యాదిలకు జన్మించి, ఆది పరాశక్తి అంశగా జాతి జనులను జాగృతం చేయవచ్చిన కారణ జన్ముడు.12 ఏళ్ల వయస్సు లో భృగరాజు గురువు సమక్షంలో దీక్ష పొంది, చాంద్రాయణ గుట్ట వద్ద నున్న కాలోకుండ సరస్సు లో స్నానం ఆచరించి, చెన్న కేశవ స్వామి దర్శనం చేసుకుని, పార్వతి దేవీ సమక్షంలో ధ్యాన నిమగ్నుడయ్యాడు. జంతుబలులను నిరసించి, అమ్మవారికి పొంగలిని నైవేద్యం పెట్టి, భక్తి సాగరంలో మునిగాడు. తినడానికి తిండి లేకున్నా ధర్మాన్ని వదలక, సట్లీ పూజ, హోలీ సంప్రదాయ పండుగలతో ప్రజల్లో ధార్మిక భావన పెంచిన గొప్ప వాడు. తిరుపతిలో హాతీరామ్ బాబా భక్తిని కొనియాడి, వెంకటేశ్వర స్వామిని దర్శనం చేసుకుని,భక్తి మార్గం లో నడవాలని ప్రజలకు బోధించాడు. ఆధ్యాత్మిక చైతన్యంతో నిండి , విలువలు విద్యను ఆర్జించి, నాగరికతతో జీవిస్తూ , ఇతర మతాల్లోకి చేరకుండా, తన ధర్మాన్ని కాపాడుకోవటం అనే సూత్రాలతో ఉద్యమించిన సంత్ సేవాలాల్ మహారాష్ట్ర లో సమాధి పొంది, సేవా నిరతి ని, ఆధ్యాత్మిక చింతనను, భగవత్ తత్వాన్ని పంచిన ఈయన, అందరికి మార్గదర్శకుడు అయ్యాడు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కడప గండి తండా గ్రామ సర్పంచ్ రాము నాయక్, ఉపసర్పంచ్ శీను నాయక్ పాలకవర్గ సభ్యులు పూజారి మోత్య నాయక్ బుచ్చ నాయక్ రామావత్ భాస్కర్ నాయక్ మోహన్ నాయక్ గణేష్ నాయక్ జగ్రామ్ నాయక్ శివ నాయక్ శంకర్ నాయక్ కిషన్ నాయక్ గ్రామ ప్రజలందరూ విజయవంతం చేయడం జరిగింది.



## మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని

### మహాశివుని దర్శించుకున్న మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాత సూర్య) :** మహాశివరాత్రి సందర్భంగా భరత్ నగర్ కాలనీ హరిహర క్షేత్రంలో విశాలాక్షి సమేత విశ్వేశ్వరుని మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ ని భరత్ నగర్ కాలనీ అధ్యక్షులు పి.నాగిరెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తుకారాం, సోమయ్య, సత్యనారాయణ, బిక్షపతి గౌడ్, నాగరాజు, వెంకటపతి రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి




**బాలానగర్, ఫిబ్రవరి15 (ప్రభాత సూర్య) :** మహా శివరాత్రి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్, కళ్యాణ్ నగర్ శివాలయంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్, ఏ బ్లాక్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బంధిగ బాలనరసింహ, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ సెక్రటరీ జిల్లా శివ, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజానంద్ శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు చంద్రపాల్, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ సి ఎమ్మెల్సీ అంజిరెడ్డి



**అమీన్ పూర్ ఫిబ్రవరి 15 ప్రభాత సూర్య :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజవర్గంలో అమీన్పూర్ పట్టణంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీ సీ. అంజి రెడ్డి మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి శంభు లింగేశ్వరాలయంలో మరియు లక్ష్మీ గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఐశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈపర్వదిన సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ డాక్టర్ శ్రీ సీ. అంజి రెడ్డి మరియు వారి సతీమణి సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి మాట్లాడుతూ ఈ పవిత్రమైన రోజున రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేస్తూ, పరమేశ్వరుని కృపా కటాక్షాలు ప్రతి ఇంటిపై ఉండాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను.ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణే భారతీయ జనతా పార్టీ లక్ష్యం. సనాతన సంస్కృతిని కాపాడుతూ, ప్రజల అభివృద్ధి -- రాష్ట్ర అభ్యున్నతే మా సంకల్పం.భక్తి మార్గంలో ప్రజలతో కలిసి నడుస్తూ, సేవే నా ధ్యేయం అని మరోసారి సంకల్పిస్తున్నాను. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త భాస్కర్ రెడ్డి మరియు దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.



## శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయంలో భక్తి శ్రద్ధలతో మహా శివరాత్రి వేడుకలు

### ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు

### ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలి


### పిఏసి చైర్మన్, శాసనసభ్యులు అరేకపూడి గాంధీ



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాత సూర్య) :** కూకట్ పల్లి జోన్ పాపిరెడ్డి నగర్ లోగల శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయంలో ఆదివారం మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ ఇతర నేతలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ క్షమిటి సభ్యులు ఎమ్మెల్యే తో పాటుగా ఇతర నేతలను శాలువతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ పరమశివుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు నార్నె శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, సీనియర్ నేతలు నాయినేని చంద్రకాంత్ రావు, సంజీవ్ రెడ్డి బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ఆలయ చైర్మన్ ధర్మరావు, అధ్యక్షుడు ఆడెపు ప్రభాకర్, బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు నేతలు రాపోలు తిరుపతిరెడ్డి, పి.శంకర్ రెడ్డి , తాటి కిరణ్, వనం. ఆంజనేయులు, ముత్యం వెంకటరెడ్డి, పాండుగౌడ్ , జనపల్లి వెంకటరెడ్డి, నల్లసాని.బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, జాలపు,శంకర్ రెడ్డి, నరసింహులు పద్మశాలి, ప్లంబర్ యాదగిరి, వెంకటేశ్వర రెడ్డి, మహేందర్ రెడ్డి , గోపాల్, రామ నర్సింహారెడ్డి, సత్యనారాయణ , దశరథ, వెంకటేష్, ఉదయ్ కుమార్, మహేష్ , రఘు, నర్సింలు, వినయ్, నరసింహ , లక్ష్మణ్ మేస్త్రి ,లక్ష్మమ్మ, శోభ , పద్మ, కర్ణ, పద్మ, బస్తి వాసులు ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సందర్భంగా మహా శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాత సూర్య) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ లో రామకృష్ణ వీధిలో వెలసిన శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు గుండడి రవీందర్ కుమార్ సతీమణి లావణ్య శివునికి అభిషేకం, ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ఆ మహా దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జె పురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి శుభ సందర్భముగా మహా శివుని దర్శించుకుని భక్తులు శివలింగానికి పూజలు అభిషేకం నిర్వహించి స్వామివారి ఆశీస్సులు తీర్థ ప్రసాదాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందగలరని తెలిపారు.






## కెపిహెచ్బి మూడో రోడ్ లో కన్నుల పండుగగా మహాశివరాత్రి వేడుకలు

### మహాశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ యువ నాయకులు గాదె శివ

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రభాత సూర్య) :** మహాశివరాత్రి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ కేపీహెచ్బీ మూడో రోడ్డులోని శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు కన్నుల పండుగగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు మోటేపల్లి రంగమోహన్ తో కలిసి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ మహాశివుని దర్శించుకుని అర్చన, అభిషేక కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా గాదె శివ మాట్లాడుతూ మహాదేవుడు శివుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, అందరి ఇళ్లలో శాంతి, సౌభాగ్యం, ఐశ్వర్యం నెలకొనాలని కోరుకుంటూ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేపీహెచ్బీ ఎస్సై లింగం, ఉపేంద్రనాయుడు, వరుణ్, వెంకటేష్, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ జయంతి వేడుకలలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్...





**పటాన్చెరు ఫిబ్రవరి 15 ప్రభాత సూర్య :** మండలం లో నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా, సేవాలాల్ మహారాజ్ సేవలను స్మరించుకోవడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను.సమాజంలో సమానత్వం, ధర్మం, సేవా భావం అనే విలువలను బోధించిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్. ఆయన చూపించిన మార్గం మనందరికీ ఆదర్శం. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ, సమాజ అభివృద్ధి కోసం ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని సంకల్పించాము. సేవాలాల్ మహారాజ్ ఆశయాలు యువతలో చైతన్యం నింపాలని, సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నాను.ఈ కార్యక్రమం లో స్థానికనాయకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ రోగులకు భారీ ఊరట

## దేశవ్యాప్తంగా డే కేర్ సెంటర్లు

## రాష్ట్రాల జిల్లా ఆసుపత్రుల్లో ఏర్పాటు

## రాబోయే మూడేళ్లలో అందుబాటులోకి

## కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి: క్యాన్సర్ రోగులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. దేశవ్యాప్తంగా జిల్లా ఆసుపత్రుల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేళ్లలో ఈ కేంద్రాలను నెలకొల్పనుండగా, 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 కేంద్రాలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నిర్ణయంతో కీమోథెరపీ వంటి కీలక చికిత్సలు రోగుల నివాస ప్రాంతాలకు దగ్గరగా అందుబాటులోకి రానున్నాయి. క్యాన్సర్ చికిత్స కోసం రోగులు నెలల తరబడి ఎన్నోసార్లు ఆసుపత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజలు కీమోథెరపీ కోసం నగరాల్లోని పెద్ద ఆసుపత్రులకు ప్రయాణించడం శారీరకంగా, ఆర్థికంగా పెనుభారంగా మారుతోంది. ప్రయాణం, బస, ఆహారం, రోజువారీ వేతనం కోల్పోవడం వంటి ఖర్చులు కుటుంబాలను కుంగదీస్తున్నాయి. కీమోథెరపీ తీసుకునే రోగులు బలహీనంగా ఉండటంతో, వారికి సహాయకులు తోడుగా వెళ్లాల్సి రావడం అదనపు భారం. ఈ ఇబ్బందులను దూరం చేసేందుకే ప్రభుత్వం జిల్లాస్థాయిలో ఈ డే కేర్ కేంద్రాలను ప్రారంభిస్తోంది. ఈ కేంద్రాల ఏర్పాటుకు ముందు ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో కలిసి లోటుపాట్లపై అధ్యయనం చేసింది. క్యాన్సర్ కేసుల సంఖ్య, రోగుల భారం, మౌలిక సదుపాయాల లభ్యత ఆధారంగా జిల్లాలను ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లాల్లోని వైద్యులు, నర్సులకు ప్రభుత్వ వైద్య కళాశాలలు, ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రాల్లో 4 నుంచి 6 వారాల పాటు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. కీమోథెరపీ మందుల మోతాదు, దుష్ప్రభావాల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల ఎదుర్కోవడం, మందుల భద్రత వంటి అంశాల్లో వారికి శిక్షణనిచ్చారు. ఈ కేంద్రాల ద్వారా అవసరమైన కీమోథెరపీ మందులను ఉచితంగా అందించనున్నారు. క్యాన్సర్ చికిత్సలో మందుల ఖర్చు అధికంగా ఉండే నేపథ్యంలో ఈ నిర్ణయం రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మందుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం సరఫరా వ్యవస్థను కూడా బలోపేతం చేస్తోంది.

# పెర్ఫామెన్స్ వీక్, పబ్లిసిటీ పీక్

## బడ్జెట్ పుస్తకంలో బొమ్మలు హైలెట్

## ఆదాయ వ్యయాలపై పొంతలన లేని లెక్కలు

## బడ్జెట్ తీరుపై మండిపడ్డ మాజీ ఆర్థికమంత్రి బుగ్గన

అమరావతి,ఫిబ్రవరి: కూటమి ప్రభుత్వ పనితీరు 'పెర్ఫామెన్స్ వీక్, పబ్లిసిటీ పీక్' అన్నట్టుగా ఉందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు. బడ్జెట్ పుస్తకంలో బొమ్మలు తప్ప అసలు ఆదాయాలు, ఖర్చుల స్పష్టమైన వివరాలు లేవని ఆరోపించారు. ఏపీ బ్జడెట్ 2026-27పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు . ఇప్పటికే రూ.3.12 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారని, కానీ రాష్ట్ర మొత్తం అప్పులపై స్పష్టత ఇవ్వలేదని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెప్పడం పెద్ద నేరమని, బ్జడెట్‌లో చెప్పిన అనేక అంశాలు ఊహాగానాలేనని విమర్శించారు.రూ.90 వేల కోట్లకంటే ఎక్కువ ఆదాయం వచ్చే పరిస్థితి లేకపోయినా, 60 శాతం పెరిగినట్టు అంచనాలు చూపిస్తున్నారని చెప్పారు. సూపర్ సిక్స్ హామీల అమలుకు ఎంత నిధులు కేటాయించారో వెల్లడించలేదని ప్రశ్నించారు బుగ్గన.. తమ హయాంలో గ్రామ సచివాలయాలు, విలేజ్ క్లినిక్స్, నాడు-నేడు కింద పాఠశాలలు, ఆస్పత్రులు, మెడికల్ కాలేజీలు, పోర్టులు నిర్మించామని గుర్తుచేశారు. మహిళలు, రైతులు, విద్యార్థులకు పలు పథకాల ద్వారా ఆర్థిక సాయం అందించామని తెలిపారు.కాగ్ నివేదికల ప్రకారం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారలేదని, కేంద్రం కంటే ఆదాయ వృద్ధి ఎక్కువగా ఉందని చెప్పారు బుగ్గన? జల జీవన్ మిషన్ కింద ఖర్చు చేసిన నిధులపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ల ద్వారా తెచ్చిన అప్పులపై శ్వేత పత్రం విడుదల చేయాలని కోరారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్ సిలిండర్ వంటి హామీలకు తగిన కేటాయింపులు లేవని ఆరోపించారు. ఉద్యోగుల బకాయిలు రూ.40 వేల కోట్లకు చేరుకున్నాయని పేర్కొన్నారు. మొత్తం మీద ఈ బ్జడెట్ ప్రజాశ్రేయస్సుకు తోడ్పడేలా లేదని, ఇది 'అనాలసిస్ ఆఫ్ బ్జడెట్' కంటే 'అనాలసిస్ ఆఫ్ అబద్దాలు'గా మారిందని బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి విమర్శించారు. బ్జడెట్ అనేది ప్రజాశ్రేయస్సుకు తోడ్పడే విధంగా, పద్ధతిగా అధ్యయనం చేసి రూపొందించాలి. కానీ ఈసారి కూటమి ప్రభుత్వం ఇచ్చిన బ్జడెట్‌లో అంతటి లోతైన విశ్లేషణ లేకుండా ఊహాజనితమైన లెక్కలతో మాత్రమే ఏర్పాటుచేయబడిందని విమర్శించారు బుగ్గన.. అసలు ఆదాయాలు, అప్పుల వివరాలను బ్జడెట్‌లో చూపించకపోవడం ప్రజలకు గందరగోళాన్ని సృష్టిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ అప్పులను 'మట్కా నంబర్ల' మాదిరిగా చూపిస్తూ అసత్యాలు ప్రస్తావిస్తున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ సాక్షిగా అబద్దాలు చెప్పడం పెద్ద నేరమని, కానీ ఈ ప్రభుత్వం బ్జడెట్‌లో కూడా నిజాలను చెప్పలేదని బుగ్గన హెచ్చరించారు. ఈ పరిస్థితిలో ఆయన 'అనాలసిస్ ఆఫ్ బ్జడెట్' కాదు, 'అనాలసిస్ ఆఫ్ అబద్దాలు' చేయాల్సి వచ్చిందని స్పష్టం చేశారు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి..

# ఫార్ములా-ఈ కార్ రేసులో కీలక పరిణామం

## ఐఏఏస్ అధికారి అరవింద్ కుమార్ విచారణకు అనుమతి

హైదరాబాద్,ఫిబ్రవరి: ఫార్ములా-ఈ కార్ రేసు కేసు కీలక మలుపు తిరిగింది. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను ప్రాసిక్యూషన్ చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా అనుమతి లభించింది. ప్రాసిక్యూషన్ విషయంపై రాష్ట్రానికి కేంద్రం సమాచారం ఇచ్చింది. ఫార్ములా-ఈ రేసింగ్ ఒప్పందాల్లో నిబంధనల ఉల్లంఘన జరిగిందని తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గతంలోనే కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో మాజీ మంత్రి కేటీఆర్ ని విచారించడానికి తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా అరవింద్ కుమార్ విషయంలో కేంద్రం అనుమతి ఇవ్వడంతో.. ఇప్పుడు ఏసీబీ ఆయనపై కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు పూర్తి స్వేచ్ఛ పొందింది. కాగా, ఈ కేసులో ఏ1గా మాజీ మంత్రి కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అధికారి అరవింద్ ఉన్నారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

## అమనగల్లు శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు





**వేములపల్లి ఫిబ్రవరి 15 ప్రభాత సూర్య న్యూస్:** నల్గొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లుతో పాటు సల్కునూరు, వేములపల్లి, శెట్టిపాలెం గ్రామాల శివాలయాల్లో ఆదివారం మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు అధిక సంఖ్యలో శివాలయాలకు పోటెత్తి ప్రత్యేక పూజల్లో పాల్గొని శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాలను కాంతివంతం చేశారు. ఆమనగల్లు గ్రామం చారిత్రక, సాంస్కృతిక వైభవానికి నిలయంగా నిలుస్తూ శివభక్తికి ప్రసిద్ధి చెందిన గ్రామంగా పేరుగాంచింది. గ్రామంలో కొలువైన శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మహాశివరాత్రి రోజున భక్తుల రాకపోకలతో కిటకిటలాడింది. ఉదయం నుంచి గణపతి పూజ, వాస్తు పూజ, అంకురారోహణం, మహా పుష్పార్చన వంటి విశేష పూజాకార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ బ్రహ్మదేవర విద్యాసాగర్ ఆధ్వర్యంలో వేద పండితులు సూర్యకుమార్ శర్మ, మణిశర్మలు మహా పుష్పార్చన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుష్పాల అలంకరణలు, వేద మంత్రోచ్చారణలతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. సాయంత్రం వేళ గ్రామోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజమండ్రి నుంచి వచ్చిన కళాకారులచే శివసత్తుల నృత్యప్రదర్శనలు గ్రామమంతా ఊరేగింపుగా సాగి భక్తులను ఆకట్టుకున్నాయి. శివభక్తి గీతాలు, డప్పుల మేళం మధ్య శివసత్తులు చేసిన ప్రదర్శనలు పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చాయి. ఈ కార్యక్రమాల్లో ఆమనగల్లు సర్పంచ్ పిల్లల సందీప్, లక్ష్మీదేవిగూడెం సర్పంచ్ ఎలికట్టి భరత్, వార్డు మెంబర్లు, ఉత్సవ కమిటీ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, ఆర్యవైశ్యులులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేశారు

# గులాబీ గూటికి జిన్నారం మున్సిపల్ 5వ వార్డు స్వతంత్ర అభ్యర్థి శిల్పా నాగరాజు

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుల సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిక






**పటాన్చెరు ఫిబ్రవరి 15 ప్రభాత సూర్య :** పటాన్చెరు నియోజకవర్గం లోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పనిచేసేందుకు మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన స్వతంత్ర అభ్యర్థులు సైతం గులాబీ గూటికి చేరుతున్నారు. తాజాగా పటాన్చె రు నియోజకవర్గం జిన్నారం మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించిన శిల్పా నాగరాజు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో పటాన్చెరు నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వతంత్ర అభ్యర్థులు సైతం బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతుం దని తెలిపారు. ఇందుకు సంపూర్ణ సహకారం అందించిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు.. పూర్తి విశ్వాసంతో ఆశీర్వదించిన ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, రాజ్ కుమార్, కృష్ణ, గోవింద్, మచ్చేందర్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందుర్తి మేటి చందాపురంలో శివనామస్మరణ

## వైభవంగా శ్రీ శంభు లింగేశ్వర స్వామి జాతర...





**మర్రిగూడ ప్రభాత సూర్య:-** ఆధ్యాత్మికత వెల్లివిరుస్తున్న వేళ, మర్రిగూడ మండలంలోని ఇందుర్తి మేటి చందాపురం గ్రామం, శివనామస్మరణతో పులకించిపోతోంది. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని, ఇక్కడి శ్రీ పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి, జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా వెలుగొందుతున్న, ఈ ఆలయ ప్రాంగణం, శివభక్తుల రాకతో జనసంద్రంగా మారింది. శాస్త్రోక్తంగా ప్రారంభమైన ఉత్సవాలు, ?శనివారం ఉదయం నుంచే ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. తోరణాలంకరణలు, విద్యుత్ దీపాల వెలుగులతో ఆలయం దేదీప్యమానంగా వెలిగిపోతోంది. ఉత్సవాల్లో భాగంగా తొలుత గణపతి పూజ, పుణ్యాహవచనం వంటి క్రతువులను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు. ?ఆలయ కమిటీ గౌరవ సలహాదారు కుంభం మదన్ రెడ్డి, కమిటీ చైర్మన్ కుంభం వెంకట్ రెడ్డి సమక్షంలో, ప్రధాన కార్యదర్శి ఐతగోని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు కన్నులపండువగా జరిగాయి. మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అభిషేకాలు, విశేష అర్చనలు నిర్వహించి లోక కల్యాణం కోసం ప్రార్థించారు. ?ఈ ఏడాది జాతర నిర్వహణలో, ప్రధాన కార్యదర్శి ఐతగోని యాదగిరి గౌడ్ కృషి అనిర్వచనీయంగా నిలుస్తోంది. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ఆయన ప్రతి అంశాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. శివసేవే జీవసేవ అనే నినాదంతో, వేలాది మంది భక్తులకు రుచికరమైన భోజన సదుపాయం కల్పిస్తున్నారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, తాగునీటి సౌకర్యం, చలువ పందిళ్లు, ప్రసాద వితరణను ఏర్పాటు చేస్తున్నారు. జాతరలో రద్దీ పెరిగినా, నియమ నిబంధనల ప్రకారం దర్శనాలు సాగేలా, వాలంటీర్లను పురమాయించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు, కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి స్వామివారిని దర్శించుకుంటున్నారు. రాత్రంతా లింగోద్భవ కాల పూజలు, జాగరణలతో ఆలయ ప్రాంగణం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. గ్రామ వీధుల్లో నిర్వహించిన భజనలు, శివతాండవ స్తోత్ర పారాయణాలు, ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత గాఢంగా మార్చాయి. అభిషేకాలు పాలు, తేనె, పంచామృతాలతో ఏకధాటిగా కొనసాగుతున్న సేవలు,భజనలు, స్థానిక భజన మండలీలచే శివ కీర్తనల ఆలాపన జాగరణ రాత్రంతా శివనామస్మరణతో భక్తుల ప్రత్యేక ప్రార్థనలు. గ్రామ సమైక్యతకు ప్రతీక?ఇందుర్తి మేటి చందాపురంలో జరుగుతున్న, ఈ జాతర కేవలం ఒక ధార్మిక కార్యక్రమంగానే కాకుండా, గ్రామస్తులందరినీ ఏకం చేసే వేదికగా నిలిచింది. కులమతాలకు అతీతంగా జరుపుకుంటున్న, ఈ ఉత్సవం, సామాజిక సామరస్యానికి అద్దం పడుతోంది. ?వచ్చే రెండు రోజుల పాటు మరిన్ని సాంస్కృతిక కార్యక్రమాలు, రథోత్సవం వంటి వేడుకలు ఉండటంతో, భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ కమిటీ వర్గాలు తెలిపాయి.

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక





# ఎంగేజ్‌మెంట్ అయిన విషయం దాచిపెట్టిన హీరో..

## డేటింగ్ పేరుతో నన్ను మోసం చేశాడన్న మమతా మోహన్ దాస్

టాలీవుడ్ ప్రేక్షకులకు యమదొంగ సినిమాతో సుపరిచితురాలైన మమతా మోహన్‌దాస్ దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. కేవలం హీరోయిన్‌గా మాత్రమే కాకుండా గాయనిగా కూడా తన ప్రతిభను చాటుకున్నారు. మలయాళ చిత్రసీమలో కెరీర్ ప్రారంభించిన ఆమె, తర్వాత తెలుగు--తమిళ భాషల్లోనూ వరుస అవకాశాలు అందిపుచ్చుకున్నారు. తెలుగులో యమదొంగతో పాటు కృష్ణార్జున, హోమం వంటి చిత్రాల్లో నటించి మంచి ఆదరణ పొందారు. స్వచ్ఛమైన నటన, అందమైన స్క్రీన్ ప్రెజెన్స్, మృదువైన గాత్రం ఈ మూడు కలయిక ఆమెకు ప్రత్యేకమైన క్రేజ్‌ను తీసుకొచ్చాయి.అయితే కెరీర్ సక్సెస్‌ఫుల్‌గా సాగుతున్న సమయంలోనే మమత వ్యక్తిగత జీవితంలో తీవ్రమైన సవాళ్లు ఎదురయ్యాయి. 2009లో ఆమెకు మొదటిసారి క్యాన్సర్ నిర్ధారణ కావడం సినీ వర్గాలను షాక్‌కు గురిచేసింది. దీర్ఘకాల చికిత్స అనంతరం కోలుకుని మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చారు. కానీ 2013లో మరోసారి అదే వ్యాధి తిరగబెట్టింది. అంతేకాదు, ఆమెకు విటిలిగో (బొల్లి) సమస్య కూడా తలెత్తింది. వరుస ఆరోగ్య సమస్యలు ఎదురైనా ఆమె ధైర్యం కోల్పోలేదు. తన అనుభవాలను పంచుకుంటూ క్యాన్సర్ సర్వైవర్‌గా అనేక మందికి ప్రేరణగా నిలిచారు. కొంత విరామం తర్వాత 2023లో విడుదలైన రుద్రాంగి సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చి తన రీ-ఎంట్రీని గుర్తుండిపోయేలా చేసుకున్నారు.ఇటీవల ప్రముఖ నటి సుహాసిని మణిరత్నం నిర్వహించిన ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న మమతా, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనేక విషయాలను బహిరంగంగా పంచుకున్నారు. ముఖ్యంగా ప్రేమ, డేటింగ్ విషయాల్లో ఎదురైన చేదు అనుభవాలు అభిమానులను కదిలించాయి. క్యాన్సర్ నిర్ధారణ తర్వాత జీవితాన్ని మరింత సానుకూలంగా చూడాలని, సాధారణ మహిళలా తన భావోద్వేగాలను అనుభవించాలని భావించానని ఆమె తెలిపారు. మలయాళ పరిశ్రమకు చెందిన ఓ ప్రముఖ నటుడు తనను డేటింగ్‌కు ఆహ్వానించాడని, కుటుంబ సభ్యుల అనుమతితో ఆ పరిచయాన్ని కొనసాగించానని చెప్పారు. అయితే ఆ వ్యక్తికి అప్పటికే మరొకరితో నిశ్చితార్థం జరిగిన విషయం తర్వాత తెలిసిందని వెల్లడించారు. ఈ విషయం తనను తీవ్రంగా కలిచివేసిందని, నమ్మకద్రోహం మానసికంగా కుంగదీసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం మరో వ్యక్తితో పరిచయం ఏర్పడినా, అతను ప్రేమకంటే తన కెరీర్ ముఖ్యమని చెప్పడంతో ఆ బంధం కూడా ముగిసిపోయిందని తెలిపారు.ఈ అనుభవాలన్నీ తనకు జీవిత పాఠాలు నేర్పాయని, ఇప్పుడు తాను మరింత బలంగా మారానని మమతా చెప్పారు. వ్యాధులతో పోరాడి గెలవడమే కాకుండా, వ్యక్తిగత జీవితంలోని ఎదురు దెబ్బలను కూడా ధైర్యంగా ఎదుర్కొన్న ఆమె ప్రయాణం అనేక మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

# బాలీవుడ్‌ను వణికిస్తున్న బెదిరింపులు.. నటి హిమాన్షీకి ప్రాణహాని రూ.10 కోట్ల డిమాండ్!



బాలీవుడ్ ప్రముఖ నటి, గాయకురాలు హిమాన్షీ ఖురానాకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ప్రాణహాని తలపెడతామనే హెచ్చరికలు రావడం ఇండస్ట్రీలో కలకలం రేపుతోంది. ఇంతకుముందు కూడా ఇలాంటి బెదిరింపులు బాలీవుడ్ ప్రముఖులకు వచ్చాయి. జీషన్ అక్తర్ అనే పేరుతో పంపిన ఈమెయిల్‌లో పది కోట్ల రూపాయలు ఇవ్వాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఒక వాయిస్ నోట్ ద్వారా నిందితుడు హిమాన్షీని బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన హిమాన్షీ వెంటనే మొహాలీ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయగా, అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పంజాబీ చిత్రం 'సద్దా హక్'తో వెలుగులోకి వచ్చిన హిమాన్షీ, బిగ్‌బాస్ సీజన్ 13 ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారు. కేవలం హిమాన్షీ మాత్రమే కాకుండా, ఇటీవల స్టార్ డైరెక్టర్ రోహిత్ శెట్టి, హీరో రణ్‌వీర్ సింగ్‌లకు కూడా ఇలాంటి చేదు అనుభవాలే ఎదురయ్యాయి. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన హ్యారీ బాక్సర్‌గా పరిచయం చేసుకున్న ఒక వ్యక్తి, వారిద్దరికీ వాట్సాప్ ద్వారా వాయిస్ మెసేజ్‌లు పంపుతూ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్‌లను నెరవేర్చకపోతే వారి వ్యక్తిగత సిబ్బందిని హతమారుస్తానని హెచ్చరించడం బాలీవుడ్ వర్గాల్లో ఆందోళనను పెంచుతోంది. వరుసగా సినీ ప్రముఖులే లక్ష్యంగా సాగుతున్న ఈ బెదిరింపుల వెనుక ఉన్న ముఠాలను పట్టుకునేందుకు పోలీసులు తమ విచారణను వేగవంతం చేశారు.

# రెడ్ కార్పెట్‌పై ఫోటోగ్రాఫర్‌కు వార్నింగ్ ఇచ్చిన ఆయేషా ఖాన్ ..



డ్యాన్సింగ్ క్వీన్‌గా పేరుగాంచిన ఆయేషా ఖాన్ ఓ ఫోటోగ్రాఫర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ముంబైలో జరిగిన ఎబ్ఘ మీఖఅ స్పెషల్ స్క్రీనింగ్ సందర్భంగా ఈ ఘటన జరిగింది. స్క్రీనింగ్‌కు హాజరైన ఆయేషా రెడ్ కార్పెట్‌పై ఫోటోలకు పోజులు ఇస్తుండగా, కొందరు ఫోటోగ్రాఫర్లు ఆమెను వెనుక వైపు నుంచి వీడియో తీయడానికి ప్రయత్నించారు. ఇది గమనించిన ఆమె వెంటనే అసహనం వ్యక్తం చేస్తూ వారిని సున్నితంగా హెచ్చరించారు. "ఆప్ ఇజ్జత్ ఖుద్ కమాయేంగే, ఔర్ ఖుద్ హీ గవ్వాయేంగే... ప్లీజ్ మత్ కరియే, అచ్చా నహీ లగ్తా" అంటూ హిందీలో వ్యాఖ్యానించారు. అంటే "గౌరవాన్ని మీరే సంపాదించుకుంటారు... మీరే కోల్పోతారు... దయచేసి ఇలా చేయకండి, ఇది మంచిది కాదు" అనే అర్థం. ఆమె వ్యాఖ్యలు అక్కడున్న వారిని కాసేపు ఆలోచింపజేశాయి. సోషల్ మీడియా యుగంలో సెలబ్రిటీల వ్యక్తిగత గోప్యతను పట్టించుకోకుండా అసభ్యకర యాంగిల్స్‌లో ఫోటోలు తీయడం పెరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే విషయంపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో కూడా ఆయేషా స్పందిస్తూ "ఊప్స్ మూమెంట్స్ కోసం వెతకడం సరైంది కాదు" అని అభిప్రాయపడింది.

# ఒక్క డైలాగ్ నచ్చి సినిమా తీశా!

'కోర్ట్' సినిమాతో హిట్ పెయిర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు హర్ష్ రోషన్, శ్రీదేవి. వీరిద్దరూ 'బ్యాండ్‌మేళం' చిత్రంతో మరోమారు వెండితెరపై సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. సతీష్ జవ్వాజీ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని కోన వెంకట్ నిర్మించారు. మార్చి 13న విడుదలకానుంది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమా గ్లింప్స్‌ను అగ్ర దర్శకుడు త్రివిక్రమ్ సోషల్‌మీడియా ద్వారా విడుదల చేశారు. 'తాళికట్టడం కలిసి ఉండటం కోసమే అయితే.. మధ్యలో విడిచిపెట్టిన దానికి కాదురా..చిన్నప్పటి నుంచి నాతోనే ఉన్న వీడికి కట్టాలిరా' అని స్టోరీ నరేషన్ సందర్భంగా దర్శకుడు చెప్పిన డైలాగ్ నచ్చి ఈ సినిమాకు శ్రీకారం చుట్టానని నిర్మాత కోన వెంకట్ తెలిపారు. తెలంగాణ నేపథ్యంలో హృద్యమైన ప్రేమకథ ఇదని, ప్రతీ సీన్‌లో ఎమోషన్స్ పండాయని దర్శకుడు పేర్కొన్నారు. హార్ట్ టచింగ్ లవ్‌స్టోరీగా అందరిని ఆకట్టుకుంటుందని నాయకానాయికలు తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: విజయ్ బుల్గానిన్, రచన-దర్శకత్వం: సతీష్ జవ్వాజి.






# 'స్వయంభూ' టీజర్‌పై చర్చ రగిలించిన నిఖిల్ పోస్ట్ ..

**ఎవరిని ఉద్దేశించి ఆ కామెంట్ చేశాడు**

టాలీవుడ్‌లో థ్రిల్లర్ సినిమాలతో తనకంటూ ప్రత్యేక మార్కెట్ సంపాదించుకున్న యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ ప్రస్తుతం భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ స్వయంభూ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ ఇటీవల విడుదలై మంచి స్పందన దక్కించుకుంది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, యాక్షన్ ఎలిమెంట్స్‌తో టీజర్ ఆకట్టుకోవడంతో సోషల్ మీడియాలో ట్రెండ్ అయింది. అయితే టీజర్‌కు వచ్చిన పాజిటివ్ రెస్పాన్స్‌తో పాటు మరో అంశం టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. టీజర్‌ను ఎణ= క్వాలిటీలో మళ్లీ అప్‌లోడ్ చేసిన సందర్భంగా నిఖిల్ చేసిన ఒక కామెంట్ చర్చకు దారితీసింది. యూట్యూబ్ గ్లిట్జ్‌ల వల్ల టీజర్‌ను మళ్లీ అప్‌లోడ్ చేశాం అని పేర్కొన్న ఆయన, చివర్లో "రీసెంట్‌గా వచ్చిన ఒక సినిమాలా మా చిత్రంలో ఎలాంటి ాా× వినియోగించలేదు అని స్పష్టంగా చెప్పడం విశేషంగా మారింది. ఈ ఒక్క కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అయింది. నిఖిల్ ఎవరిని ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారనే దానిపై నెటిజన్లు చర్చలు మొదలుపెట్టారు. ఇటీవల విడుదలైన కొన్ని సినిమాల్లో విజువల్ ఎఫెక్ట్స్, డీప్‌ఫేక్ టెక్నాలజీ, AI టూల్స్ వినియోగంపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యకు ప్రాధాన్యం పెరిగింది. దీంతో "నిఖిల్ ఏ సినిమాను టార్గెట్ చేశాడు?" అన్న ప్రశ్న సినీ వర్గాల్లో వినిపిస్తోంది. సినిమా ప్రమోషన్‌లో భాగంగా చేసిన కామెంట్ అయినా, ఇది ఇండస్ట్రీలో టెక్నాలజీ వినియోగంపై మరోసారి చర్చ మొదలయ్యేలా చేసింది. కొందరు నిఖిల్ పారదర్శకతను ప్రశంసిస్తుండగా, మరికొందరు ఇది అవసరం లేని పోలిక అని అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి టీజర్ కంటే ఎక్కువగా నిఖిల్ చేసిన ఈ AI వ్యాఖ్యే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.'స్వయంభూ' సినిమాపై ఇప్పటికే అంచనాలు పెరిగిన వేళ, ఈ వివాదం కూడా చిత్రానికి అదనపు ప్రచారం తీసుకువచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దర్శకబృందం మాత్రం కంటెంట్ క్వాలిటీ, విజువల్ గ్రాండియర్‌పైనే దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. రిలీజ్ డేట్‌పై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.